## లక్ష్యం వంద శాతం.. విధి నిర్వహణలో అమోఘం

**అనాజీపురం, మహమ్మదాపురం బీఎల్ఓలకు ఘన సన్మానం**

**సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ రావు, తహసీల్దార్ రాజశేఖర్ రెడ్డి**





**పెన్ పహాడ్,జులై 22 .అక్షర టైమ్స్ :** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమంలో భాగంగా తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల పరిధిలో వంద శాతం ఎస్ ఐ ఆర్ గణనను అత్యంత విజయవంతంగా పూర్తి చేసిన ఇద్దరు బూత్ స్థాయి అధికారులను సూర్యాపేట రెవెన్యూ డివిజనల్ అధికారి వేణుమాధవ్ రావు, తహసీల్దార్ రాజశేఖర్ రెడ్డి మంగళవారం ఘనంగా సత్కరించారు. సూర్యాపేట ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక అభినందన సభలో పి.ఎస్-135 (అనాజీపురం) బీఎల్ఓ వనం యాదమ్మ, పి.ఎస్-138 (మహమ్మదాపురం) బీఎల్ఓ బచ్చు పద్మజలను అధికారులు శాలువాలు కప్పి, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వేణుమాధవ్ రావు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ఎస్ ఐ ఆర్ గృహ గణన ప్రక్రియ ఎన్నికల విధుల్లో అత్యంత కీలకమైనదని, దానిని ఎలాంటి లోటుపాట్లు లేకుండా వంద శాతం పూర్తి చేయడం అభినందనీయమన్నారు. బీఎల్ఓలు యాదమ్మ, పద్మజలు చూపిన అంకితభావం, కష్టపడే తత్వం తోటి సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. ఇదే ఉత్సాహంతో రాబోయే ఎన్నికల ప్రక్రియలోనూ ఓటర్లకు నాణ్యమైన సేవలు అందించాలని తహసీల్దార్ రాజశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ ఎస్ ఐ ఆర్ గృహ గణన ప్రక్రియను విజయవంతంగా పర్యవేక్షించిన ఏఎస్ఓ నవీన్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## సమస్యకు పరిష్కారమే ఎమ్మెల్యే కృష్ణారెడ్డి లక్ష్యం

**టిడిపి నేత దేవరాల సురేష్**

**లో ఓల్టేజి సమస్యకు పరిష్కారం**

**నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో సమస్యకు స్వస్తి**

**ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు**



**కావలి,జులై 22 .అక్షర టైమ్స్ :** ప్రజలు కోరిన సమస్య పరిష్కారమే లక్ష్యంగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముందుకు పోతూ పరిష్కారం చూపుతున్నారని కావలి పట్టణం 3వ వార్డు టిడిపి నాయకులు దేవరాల సురేష్, ఏఈ నాగార్జున ఇరువురు పేర్కొన్నారు. కావలి పట్టణం 3 వార్డ్ లో ఇషాక్ మియా వీధి, పోతులూరి వారి వీధి, తదితర పరిసర ప్రాంతాలలో తరచూ లో వో ల్టెజ్ వస్తునందున, ఆ ప్రాంత ప్రజల సమస్యకు పరిష్కారం లభించింది. ప్రజల విజ్ఞప్తి మేరకు కావలి శాసన సభ్యులు డివి కృష్ణారెడ్డి ఆదేశాలతో 1వ పట్టణం ట్రాన్స్కో ఏఈ నాగార్జున నూతన ట్రాన్స్ఫర్ ను బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో స్థానిక ప్రజలు ఉపశమనం పొంది ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. 171 ను, 100 కె.వి నుండి, 160 కే.వి కెపాసిటీ పెంచి, నూతన ట్రాన్స్ఫార్మ్ , అలాగే ట్రాన్స్ఫర్ 26 ను 100 కె.వి నుండి 160 కె.వికి పెంచి నూతన ట్రాన్స్ ఫార్మ్, ఏర్పాటు చేసి, ఆ సమస్య తీర్చి నందున శాసన సభ్యులు, కావ్య కృష్ణా రెడ్డి కి ప్రజలు ధన్యవాదములు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న పట్టణ టీ.డి.పి నాయకులు, 3వ వార్డ్ ప్రజల సేవకుడు దేవరాల సురేష్, కాంట్రాక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.ద

## సచివాలయం ఉద్యోగులు సమయపాలన

## పాటించాలీ కావలి యంపిడిఓ రహీం





**కావలి,జులై 22 .అక్షర టైమ్స్ :** స్వర్ణ గ్రామ సచివాలయాల ఉద్యోగులు సమయ పాలన పాటించాలని లేదంటే శాఖాపరమైన చర్యలు తప్పవు అని కావలి యం.పి.డి.ఓ రహీమాన్ పేర్కొన్నారు. బుధవారం ఆయన రూరల్ మండలంలోని చలంచర్ల గ్రామం, సిరిపురం స్వర్ణ గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఉద్యోగుల రికార్డులు పరిశీలించి, తగు సూచనలు చేశారు. సిరిపురం సచివాలయంలో తల్లికి వందనం ఒకటి పెండింగ్ లో ఉందని, డ్రాప్ ఔట్ కావడంతో బుక్ చేయలేదు అన్నారు. అంగన్వాడి సెంటర్ కు వెళ్ళే 54 మంది చిన్న పిల్లలకు ఆధార్ లు లేవని, వారిని గుర్తించి ఎన్రోల్ చేయించే విధంగా చర్యలు చేపట్టాలని సదరు ఉద్యోగికి తెలియజేశారు. సందర్భంగా పంచాయతీ కార్యదర్శి విజయకుమార్, తదితర ఉద్యోగులు ఉన్నారు.

## మెనూ ప్రకారమే ఆహారం

**పరిసరాల పరిశుభ్రతే విద్యార్థులకు ఆహ్లాదకరం**

**యం.ఈ.ఓ-2 వెంకట సుబ్బయ్య**





**కావలి,జులై 22 .అక్షర టైమ్స్ :** విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి ఆహారాన్ని అందించటమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు తగ్గట్టుగా పాఠశాలలను తనిఖీలు చేస్తున్నామని కావలి యంఎ్.ఈ.ఓ-2 వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రతి రోజు ఒక పాఠశాలను తనిఖీ చేయాలని ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. అందులో భాగంగా మండలం లోని కొత్తపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ హైస్కూల్ ను పరిశీలించడం జరిగింది అన్నారు. భోజనం, కర్రీస్, చిక్కిలు, ఎగ్ కర్రీ పరిశీలించి విద్యార్థులకు వడ్డించి, విద్యార్థులను ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. అలాగే భోజనం తిని సంతృప్తిని వ్యక్తం చేశారు. పరిసరాల పరిశుభ్రత, బాత్ రూమ్స్ శుభ్రంగా ఉంచుతున్నారా లేదా అని పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుట వలన విద్యార్థులు ఆహ్లాదకరంగా ఉంటారన్నారు. ఈ పాఠశాలలో 107 మంది విద్యార్థులు ఉండగా అందరూ ఇక్కడ భొంచేయడం చూసి సంతృప్తిగా ఉందన్నారు. సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎన్ మాధవి, సహచర ఉపాధ్యాయులు ఉన్నారు.

## విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో

## ఘనంగా జాతీయ పతాక దినోత్సవ వేడుకలు





**పొదలకూరు,జులై 22 .అక్షర టైమ్స్ : (రిపోర్టర్ ఆనంద్)** పొదలకూరులోని విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ పతాక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జి. కామాక్షి మాట్లాడుతూ, "మన జాతీయ పతాకం దేశ ఐక్యతకు, స్వాతంత్ర్యానికి, త్యాగాలకు ప్రతీక. ప్రతి విద్యార్థి జాతీయ పతాకాన్ని గౌరవించడం, దేశభక్తిని పెంపొందించుకోవడం తమ బాధ్యతగా భావించాలి" అని తెలిపారు.అనంతరం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ పతాకానికి గౌరవ వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశభక్తి గీతాలు, దేశప్రేమను చాటే కార్యక్రమాలతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొని జాతీయ పతాకం పట్ల తమ గౌరవాన్ని చాటుకున్నారు.

## ఘనంగా దివంగత ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతు పండు విగ్రహావిష్కరణ

**జయంతి సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం**

**ఘన నివాళులు అర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు**



**గోకవరం,జులై 22 .అక్షర టైమ్స్ :** దివంగత గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతు పండు జయంతి సందర్భంగా ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమం బుధవారం గోకవరం ప్రెస్ క్లబ్ లో అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రభుత్వ అధికారులు, పాత్రికేయులు, అభిమానులు, ప్రజలు, ప్రెస్ క్లబ్ సభ్యులు భారీ సంఖ్యలో హాజరై నివాళులర్పించారు.ముందుగా రౌతు పండు కుటుంబ సభ్యులు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం నాయకులు, అధికారులు, పాత్రికేయులు, అభిమానులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఊ.. మాట్లాడుతూ, రౌతు పండుతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పాత్రికేయుల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. గోకవరం ప్రాంతంలోనివిలేకరులందరి నీ ఒకే వేదికపైకి తీసుకురావడంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి పునాది వేయడంలో, విలేకరులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో ఆయన చేసిన సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. ఆయన లేని లోటు పాత్రికేయ సమాజానికి ఎప్పటికీ తీరనిదని భావోద్వేగంతో నివాళులర్పించారు. దివంగత రౌతు పండు జయంతిని పురస్కరించుకుని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాజమహేంద్రవరం నుంచి విచ్చేసిన ప్రముఖ వైద్యులు నిరుపేదలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ,ఊ.. రౌతు పండు పాత్రికేయ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని నిష్పాక్షిక పాత్రికేయానికి ఆయన నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. సమాజానికి ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచి పోతాయని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రెస్ క్లబ్ సభ్యుల బాధ్యత అని పేర్కొన్నారు...ఈ సందర్భంగా దివంగత రౌతు పండు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, ఇంతకాలం మా కుటుంబం మాత్రమే ఆయనపై అభిమానాన్ని చూపుతుందని భావించాం కానీ ఇప్పుడు అనేక కుటుంబాలలో ఉన్న సభ్యులందరూ కూడా ఆయనను స్మరించుకుంటూ ప్రేమాభిమానాలు చూపడం ఎంతో ఆనందంగా ఉంది అని అన్నారు ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఆయన జయంతి వేడుకలను నిర్వహించి, ఆయన సేవలను చిరస్మరణీయంగా నిలిపేలా కృషి చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారు తెలిపారు.

## కావలి రైల్వే స్టేషన్ ఆధునీకరణ, పలు రైళ్లకు హాల్ట్ కల్పించాలి

**కేంద్ర రైల్వే మంత్రిని కోరిన రాజ్యసభ సభ్యులు బీద**



**నెల్లూరు,జులై 22 .అక్షర టైమ్స్ :** రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను న్యూఢిల్లీలో కలిసి, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా ప్రజలకు అత్యంత ప్రాధాన్యమైన రెండు కీలక అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు. కావలి రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఆధునీకరించాలని, అలాగే పలు ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్ రైళ్లకు కావలి రైల్వే స్టేషన్‌లో నిలుపుదల కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ బీద మస్తాన్ రావు యాదవ్ మాట్లాడుతూ, కావలి రైల్వే స్టేషన్ దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఎన్.ఎస్.జి-4 కేటగిరీ కి చెందిన ముఖ్యమైన స్టేషన్ అని తెలిపారు. 2024--25 ఆర్థిక సంవత్సరంలో ఈ స్టేషన్ ద్వారా రూ.13.41 కోట్లకు పైగా ఆదాయం సమకూరగా, 10.83 లక్షల మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి ప్రయాణించారని, ఏటా సుమారు 20 లక్షల మంది ప్రయాణికులు ఈ స్టేషన్‌ను వినియోగిస్తున్నారని వివరించారు. ఈ స్థాయి ఆదాయం, ప్రయాణికుల రద్దీ ఉన్నప్పటికీ కావలి స్టేషన్‌కు అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అవకాశం లభించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. కావలి ప్రాంతం రామాయపట్నం పోర్టు, ఐఎఫ్ఎఫ్‌సీఓ కిసాన్ సెజ్, ఏపీఐఐసీ పారిశ్రామిక పార్కులు, జాతీయ రహదారి--16కు అనుసంధానంగా ఉండటంతో భవిష్యత్తులో ప్రయాణికుల రద్దీ, సరుకు రవాణా మరింత పెరిగే అవకాశముందని తెలిపారు. అందువల్ల ప్లాట్‌ఫారమ్‌ల విస్తరణ, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఎస్కలేటర్లు, లిఫ్టులు, ఆధునిక వెయిటింగ్ హాల్స్, డిజిటల్ ప్రయాణికుల సమాచార వ్యవస్థ, మల్టీ లెవెల్ పార్కింగ్ తదితర సౌకర్యాలతో కావలి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే ప్రజల చిరకాల డిమాండ్ మేరకు శబరి ఎక్స్‌ప్రెస్ (17229/17230), హౌరా--ఎస్ఎంవీటీ బెంగళూరు ఎక్స్‌ప్రెస్ (12863/12864), హౌరా--చెన్నై మెయిల్ (12839/12840) మరియు చెన్నై--న్యూఢిల్లీ గ్రాండ్ ట్రంక్ (12615/12616) రైళ్లకు కావలి రైల్వే స్టేషన్‌లో హాల్ట్ మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని విజ్ఞప్తి చేశారు. ఈ రైళ్ల నిలుపుదల వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, అయ్యప్ప భక్తులు, సాధారణ ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వినతులను సానుకూలంగా పరిశీలించి, కావలి ప్రాంత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపీ శ్రీ బీద మస్తాన్ రావు యాదవ్ తెలిపారు. ఈ సమాచారం బీద మస్తాన్ రావు యాదవ్ కార్యాలయం నెల్లూరు నుంచి తెలియజేయబడింది.

## మహిళల భద్రత కోసమే 'శక్తి' యాప్ పొదలకూరు ఎస్సై శివ రాకేష్

**విజ్ఞాన్ జూనియర్ కాలేజీలో ఏపీ పోలీస్ శక్తి యాప్‌పై అవగాహన సదస్సు**





**పొదలకూరు,జులై 22 .అక్షర టైమ్స్ : (రిపోర్టర్ ఆనంద్)** మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతను మరింత పటిష్ఠం చేయాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ పోలీసులు రూపొందించిన 'శక్తి' యాప్ ను ప్రతి మహిళ తప్పనిసరిగా వినియోగించుకోవాల్సిన భద్రతా సాధనమని పొదలకూరు ఎస్సై శివ రాకేష్ పేర్కొన్నారు.పొదలకూరులోని విజ్ఞాన్ జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఏపీ పోలీస్ శక్తి యాప్ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినులకు, అధ్యాపకులకు యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో మహిళలు, విద్యార్థినులు భయాందోళనలకు గురికాకుండా వెంటనే శక్తి యాప్‌లోని ఎస్ఓఎస్ బటన్‌ను నొక్కడం ద్వారా పోలీసులకు క్షణాల్లో సమాచారం చేరుతుందని తెలిపారు. మహిళలపై వేధింపులు, అత్యవసర సంఘటనలు, అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనప్పుడు శక్తి యాప్ ద్వారా తక్షణ సహాయం పొందవచ్చని చెప్పారు.శక్తి యాప్‌లో ఫిర్యాదుల నమోదు, కుటుంబ సమస్యలకు సంబంధించిన ఫ్యామిలీ కౌన్సెలింగ్ సేవలు, సురక్షిత ప్రయాణానికి సంబంధించిన సదుపాయాలు, మహిళలపై నేరాలు, అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించే అవకాశం వంటి అనేక ఉపయోగకరమైన సేవలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, పోలీసు శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఈ యాప్‌ను రూపొందించిందని పేర్కొన్నారు.అంతకుముందు శక్తి టీమ్ సభ్యులు విద్యార్థులకు యాప్‌ను మొబైల్‌లో ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి, రిజిస్ట్రేషన్ ఎలా పూర్తి చేయాలి, అత్యవసర సమయంలో ఎస్ఓఎస్ సేవను ఎలా ఉపయోగించాలి అనే అంశాలను ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా వివరించారు.యాప్‌లోని వివిధ ఫీచర్లను వివరించి, ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు.మహిళల భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు.ఎలాంటి వేధింపులు, అనుమానాస్పద సంఘటనలు ఎదురైనా ఆలస్యం చేయకుండా శక్తి యాప్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.సదస్సు అనంతరం విజ్ఞాన్ జూనియర్ కాలేజీ యాజమాన్యం ఎస్సై శివ రాకేష్‌ను ఘనంగా సన్మానించి, మహిళల భద్రత కోసం పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించింది.ఈ కార్యక్రమంలో శక్తి టీమ్ ఏఎస్సై సుబ్బరాజు, శామ్యూల్, పోలీసు కానిస్టేబుళ్లు జి. రంగయ్య, సుప్రియ, విజ్ఞాన్ జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ ఎం. సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఏ. సుబ్బారావు, అకాడమిక్ డీన్ చల్లా కృష్ణ, అధ్యాపకులు ఏ. చంద్రశేఖర్, కళాశాల సిబ్బంది, విద్యార్థినులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్పీ బీవీడీ డిగ్రీ కాలేజి లో మెగా జాబ్ మేళా..



**పొదలకూరుజులై 22 .అక్షర టైమ్స్ : (రిపోర్టర్ ఆనంద్)** పొదలకూరు పట్టణంలోని సాయి విద్యానికేతన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎస్పీ బీవీడీ డిగ్రీ కాలేజి నందు మంగళవారం "లక్ష్య ఫౌండేషన్" ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ డ్రైవ్ లో దాదాపు 14 కంపెనీలు పాల్గొని వివిధ రకాలైన ఉద్యోగాలలో ఇంటర్వ్యూలను నిర్వహించారు.ఈ జాబ్ మేళాకు 138 మంది విద్యార్థులు హాజరు కాగా అందులో 48మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన 48మందిలో 26 మంది విద్యార్థులు ఆయా కంపెనీలకు సంబంధించి రెండవ రౌండ్ కు ఎంపిక కాగా మిగిలిన 22 మంది విద్యార్థులు వారి ఉద్యోగాలకు సంబంధించి నియామక పత్రాలను పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్విఎన్ విద్యా సంస్థల చైర్మన్ వెంకటేశ్వర్లు, మేనేజింగ్ డైరెక్టర్ నరేంద్ర రెడ్డి, లక్ష్య ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ భారతి,ప్లేసుమెంట్ మేనేజర్ భానుచంద్రారెడ్డి, డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు,జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ రామానాయుడు, మరియు వివిధ కంపెనీల హెచ్ ఆర్ లు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జీవోను తక్షణమే రద్దు చేయాలి

**డిమాండ్ చేసిన కావలి డాక్యుమెంట్ రైటర్లు, డి.టి.పి ఆపరేటర్లు**

**మోకాళ్లపై కూర్చొని వినూతన రీతిలో నిరసన వ్యక్తం**



**కావలి,జులై 22 .అక్షర టైమ్స్ :** రిజిస్ట్రేషన్ కేంద్రాల ఏర్పాటుతో ప్రజలకు మేలు జరుగుతుందంటూ ప్రభుత్వం చెబుతున్న మాటలు మోసపూరిత మైనవని, వాటిని నమ్మే పరిస్థితిలో తాము లేమని కావలి డాక్యుమెంట్ రైటర్ల సంఘం స్పష్టం చేసింది. జీవనోపాధిపై దెబ్ ఎన్నో ఏళ్లుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద ప్రజలకు సేవలు అందిస్తూ జీవిస్తున్న తమ పొట్ట కొట్టేలా ఈ జీవో నంబర్ 396 ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం నిలిపివేసే వరకు ఈ పెన్ డౌన్ కార్యక్రమాన్ని విరమించేది లేదని ఏక కంఠంతో స్పష్టం చేశారు. ప్రజలు తమ ఇష్టానుసారం, సౌకర్యార్థం డాక్యుమెంట్ రైటర్ల ద్వారా దస్తావేజులు తయారు చేయించుకునే పాత పద్ధతినే ప్రభుత్వం కొనసాగించాలని, దానికి సంబంధించిన స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పిడివియం ప్రసాద్, అధ్యక్షులు అమెరిశెట్టి వెంకట్రావు కార్యదర్శి షేక్ పార్థు ట్రెజరర్ ఉప్పాల రాంప్రసాద్, జాయింట్ సెక్రెటరీ గుడిపల్లి వెంకట్రావు జాయింట్ ట్రెజరర్ బెజవాడ ప్రసన్నకుమార్, సర్రాజు శ్రీనివాసులు, వినుకోట పవన్ కుమార్ సంఘం నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో డాక్యుమెంట్ రైటర్లు, డిటిపి ఆపరేటర్లు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ నూతన

## డీఎస్పీ వేమారెడ్డిని కలిసిన మహిళా నేతలు


**అంబేద్కర్ షీల్డ్‌తో సత్కరించిన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ మహిళా ప్రతినిధులు**



**నెల్లూరు,జులై 22 .అక్షర టైమ్స్ :** ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కొప్పాల రఘు ఆదేశాల మేరకు కమిటీ విభాగం మహిళా ప్రతినిధులు బుధవారం జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ కార్యాలయం నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వేమారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ జిల్లా మహిళా ఇన్చార్జ్ అధ్యక్షురాలు ఎన్. జయశ్రీ, నెల్లూరు నగర అధ్యక్షురాలు సిహెచ్. నాగమణి, నెల్లూరు రూరల్ అధ్యక్షురాలు అరవ అమ్ములు కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రంతో కూడిన షీల్డ్‌తో పాటు శాలువా కప్పి వారిని ఘనంగా సత్కరించారు. మహిళల భద్రత, ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖతో సమన్వయంగా పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు. నూతన బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ వేమారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ జిల్లా మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి ఎం. శైలజ, చేవూరు పద్మావతి, వాణి, కారూరు సుహాసిని తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి సిబిఎన్ కు

## స్వాగతం పలికిన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు



**నెల్లూరు,జులై 22 .అక్షర టైమ్స్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారిక పర్యటన నిమిత్తం బుధవారం ఉదయం న్యూఢిల్లీకి చేరుకున్నారు. ఉదయం 10.00 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి రాజ్యసభ సభ్యులు డా. బీద మస్తాన్ రావు యాదవ్ విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రితో డా. బీద మస్తాన్ రావు యాదవ్ స్వల్పంగా చర్చించారు. రాష్ట్ర ప్రయోజనాల సాధనకు కేంద్ర ప్రభుత్వంతో జరగనున్న సమావేశాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ అధికారిక పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్లమెంట్ హౌస్‌కు చేరుకుని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు అని నెల్లూరు ఆయన కార్యాలయం నుంచి తెలియజేశారు.